15
4

DISCOM

Er. A. Punna Rao,
59-2-1, 1st Lane,
Ashok Nagar,
Vijayawada - 520010

The Secretary
A.P.E.R.C.
Singareni Bhavan
Hyderabad - 500004

**Lr. No. : 900/2018 - Tariff - Dt. 29-11-2018**

సర్,

**విషయము : బంహిరంగ విచారణ - విజయవాడలో - 08-01-2019 - టారిఫ్ ప్రతిపాదలన గురించి.**

08-01-2019న విజయవాడలో టారిఫ్ ప్రతిపాదనల గురించి ఎస్.సి. ఆపరేషన్ కార్యాలయమున జరుప నిశ్చయించినారని తెలుగు పత్రికల ద్వారా తెలిసినది.

ఎస్.ఇ. గారి సభల హాలు చాలా చిన్నది. 2018లో ఫిబ్రవరిలో బహిరంగ విచారణ సందర్భముగా 100 మంది పైగా వినియోగదారులు వరండాలో నిలబడి ఉండుట జగమెరిగిన సత్యము. తిరుపతి డిస్కంలో నాలుగైదు చోట్ల బహిరంగ విచారణలు వినియోగదారుల సౌకర్యార్థం జరిపెడివారు. ఈ సారి రెండు చోట్లే, ఇస్రో రాకెట్ల వేగంతో జరుపుతున్నారు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల విద్యుత్ వినియోగదారులు విజయవాడ విచారణకు వచ్చెదరు. ఎన్నికల సంవత్సరంలో రాజకీయ పక్షాల వారు ఇబ్బడిముబ్బడిగా వచ్చు అవకాశములు మెండుగా ఉన్నది.

విద్యుత్ కార్యాలయము పక్కన విశాలమైన స్థలము ఉన్నది. కావున గౌరవ ఎ.పి.ఇ.ఆర్.సి. వారు డిస్కం వారి సహకారముతో అచ్చట టెంట్‌లు వేసి విచారణ కొనసాగించవచ్చును. ఆ స్థలములో అంబేద్కర్‌గారి విగ్రహం ఉన్నది. ఈ సారైనా ఇ.ఆర్.సి. వారు అంబేద్కర్ గారి భావజాలమునకు ప్రభావితులై విద్యుత్ వినియోగదారుల శ్రేయస్సును కొంతవరకైనా కాపాడుతారని చిన్న కొండంత ఆశ. జనవరి చలికాలంలో ఉన్నది. వినియోగదారులకు ఏ.సి.లు అవసరం లేదు. తమకు అవసరమైతే ఏ.సి.లుకానీ, కూలర్స్ కానీ సమకూర్చవచ్చును. కావున ఎ.పి.ఇ.ఆర్.సి. వారు డిస్కం వారికి నచ్చచెప్పి విద్యుత్ కార్యాలయం ఆవరణంలోని విశాలమైన స్థలములో విచారణ ఏర్పాటు చేయగలరని ఆశిస్తున్నాము. వినియోగదారులకు కూర్చొను అవకాశం కలుగును.

భవదీయుడు,

Apunnarao

ఎ.పున్నారావు

Andhra Pradesh Electricity Regulatory Commission * Hyderabad
2854
3 DEC 2018